

• నగరంలో పంచాంగ శ్రవణం

వడగండ్ల వానతో పంట నష్టం





• చందూర్‌లో పంటను పరిశీలిస్తున్న నాయకులు

- అకాల వర్షం, వడగండ్లతో దెబ్బతిన్న వరి పంట
- బోధన్ డివిజన్‌లో 2వేల ఎకరాలకు పైగా నష్టం
- వివరాలను సేకరిస్తున్న వ్యవసాయాధికారులు
- పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



నిజామాబాద్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో రైతులకు భారీ నష్టం సంభవించింది. ఒకేసారి ఉరుములు, మెరుపులతో సోమవారం రాత్రి వర్షం పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పొలాలతో పాటు రోడ్లవెంట ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. అలాగే చేతికొచ్చిన వరిపంటకు నష్టం జరిగింది. పంట కోసే స్థితిలో ఉన్న సమయంలో పడిన వడగండ్లతో ధాన్యం నేలరాలింది. వారం రోజుల్లో పొలాలు కోస్తామనుకున్న రైతులకు ఈ వడగండ్ల వల్ల భారీగా నష్టం జరిగింది. బోధన్ డివిజన్ పరిధిలో పడిన ఈ వడగండ్ల వర్షం వల్ల పంటలు దెబ్బతినడంతో వ్యవసాయ అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. మండలాల పరిధిలో దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ నేతలు కూడా పరిశీలించడంతో పాటు రైతులను ఆదుకుంటామని హామీ ఇస్తున్నారు.

బోధన్ డివిజన్‌లో 2వేల ఎకరాల మేర నష్టం

జిల్లాలోని బోధన్ డివిజన్ పరిధిలో సోమవారం రాత్రి పడిన వడగండ్ల వర్షం వల్ల పెద్ద ఎత్తున వరిపంట దెబ్బతింది. బోధన్, సాలూరా, పోతంగల్, కోటగిరి, రుద్రూర్, వర్ని, మోస్రా, చందూర్ మండలాల పరిధిలో పడిన ఈ వర్షం వల్ల పంటలకు నష్టం జరిగింది. గత కొన్ని రోజులుగా పంటలు కోస్తున్న రైతులు ఈ వడగండ్లు ఒకేసారి పడటంతో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని వాపోతున్నారు. గాలి దుమారంతో పాటు వడగండ్లు పడటం వల్ల కోసే స్థితిలో ఉన్న పంట నేలరాలింది. బోధన్ డివిజన్ పరిధిలోని రైతులు ముందస్తుగానే వరినాట్లు వేశారు. ఇప్పటికి 60 శాతం పైగా రైతులు పంటలను కోశారు. మిగతా రైతులు పంటలను కోసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉగాది పండుగ సమయంలో పడిన ఈ వర్షం వల్ల ఎక్కువ మొత్తంలో నష్టపోయామని రైతులు వాపోతున్నారు. బోధన్ డివిజన్ పరిధిలో పడిన ఈ వర్షం వల్ల సుమారు 2వేల ఎకరాల వరకు పంటకు కొంత మేర నష్టం జరిగినట్లు రైతులు వివరించారు. వడగండ్లు ఎక్కువ పడ్డ చోట పంటలు 40 నుంచి 50 శాతం వరకు దెబ్బతినగా వర్షం పడిన చోట 10 నుంచి 20 శాతంలోపే నష్టం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనాకు వస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ఈ వర్షాలు పడటం వల్ల తాము నష్టపోతున్నామని రైతులు వ్యవసాయ అధికారులతో పాటు పంటలను పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలకు వివరించారు. జిల్లాలో బోధన్ డివిజన్ పరిధిలో వడగండ్లకు దెబ్బతిన్న పంటల పూర్తి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రైతులు ధాన్యం అమ్ముకోగా ఆరబోసిన ధాన్యం కూడా వర్షాలకు తడుస్తుండటంతో కొనుగోళ్లను పెంచాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పంట దెబ్బతిన్న చందూర్, కోటగిరి మండలాల్లో బాన్సువాడ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి పంటలను పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.





• సాలూర మండలంలో నేలరాలిన మామిడి..



• తిమ్మాపూర్‌లో పంటను పరిశీలిస్తున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

కన్నుల పండువగా ఉగాది



- ప్రారంభమైన శ్రీ క్రోధినామ సంవత్సరం
- షడ్రుచులతో పచ్చడిని సేవించిన ప్రజలు
- జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పంచాగ శ్రవణాలు, పూజలు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం శ్రీ క్రోధినామ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పలు ఆలయాలు ఉదయం, సాయంత్రం భక్తులతో కిటకిటలాడాయి. షడ్రుచులు కలిగిన పచ్చడిని పలు చోట్ల పంచిపెట్టారు. పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలు మొదలుకొని జిల్లాకేంద్రం వరకు ఉగాది వేడుకలు ఘనంగా సాగాయి. ఆలయాల్లో దేవతామూర్తులకు కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. భక్తులు ఈ సంవత్సరం అన్ని శుభాలు కలిగి పాడి పంటలతో చల్లగా ఉండాలని వేడుకుంటూ ప్రత్యేక పూజలు జరిపారు.

(న్యూస్ నెట్‌వర్క్, నిజామాబాద్)



• మోర్తాడ్‌లో..



• నగరంలో..



• కోటగిరిలో పంచాంగ శ్రవణం



• ఏర్గట్లలో..



• మెండోరలో..



• బోధన్ రాకాసిపేటలో..

నగరంలో రంజాన్ సందడి





జిల్లా కేంద్రంలో 'రంజాన్' సందడి నెలకొంది. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వ్యాపార సముదాయాలు కిక్కిరిసిపోయాయి. పండుగకు కావాల్సిన సామగ్రి కొనుగోళ్లతో నగరంలోని ప్రధాన మార్కెట్లు రద్దీగా మారాయి. నగరంలోని గాంధీచౌక్, నెహ్రూపార్క్ నుంచి బడాబజార్ రోడ్, బోధన్‌రోడ్, శంభునిగుడి రోడ్ ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేశారు. సెంట్, అత్తరులు, మహిళలకు సంబంధించి గాజులు, మెహిందీ, శీర్ కుర్మాకు అవసరమైన పేనీలు, డ్రైఫ్రూడ్స్‌లు కొనేందుకు మహిళలు మార్కెట్‌కు తరలి వస్తున్నారు. అర్ధరాత్రి వరకు జరుగుతున్న క్రయవిక్రయాలతో నెహ్రూపార్క్ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది.

(స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)





ప్రచార జోరు

- పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా ద్వారా అభ్యర్థుల ప్రచారం
- బహిరంగ సభలు, రోడ్‌షోల కన్న సమన్వయ సమావేశాలకే మొగ్గు

నిజామాబాద్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు భిన్నమైన ప్రచారాల ను కొనసాగిస్తున్నారు. పార్టీ నేతలతో కలిసి సమావేశాలను నిర్వహిస్తూనే సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా ప్రచారాన్ని చేస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల స్టేట్‌మెంట్‌లకు కౌంటర్లు ఇస్తూనే ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నాలను చేస్తున్నారు. పార్టీ సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూనే ఇప్పటి కి నియోజకవర్గాల్లో జోరుగా సర్వేలను కొనసాగిస్తున్నారు. ఎక్కడెక్కడ ఏఏ వర్గాల నుంచి వారికి ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుంటున్నారు. ఆ వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. సర్వే సంస్థల ద్వారా వారానికి రెండుసార్లు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ ముందుకు పోతున్నారు. సోషల్ మీడియాతో పాటు సర్వే కోసం భారీ ఎత్తున అభ్యర్థులు ఖర్చు చేస్తున్నారు. శాసన సభ ఎన్నికల్లో నోటిఫికేషన్ ముందునుంచే ప్రచారం చేపట్టి సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించిన అభ్యర్థులు ఈ దఫా భిన్నంగా ఈ ప్రచారాలను కొనసాగిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

జోరుగా అభ్యర్థుల ప్రచారం

పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ పది రోజుల్లో రానుం ది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులను ముందుగానే ప్రకటించడంతో ప్రచార జోరును పెంచారు. భారీ బహిరంగ సభల కన్న మండలాల వారిగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. పార్టీ క్యాడర్ అందరూ హాజరయ్యే విధంగా చూడటంతో పాటు గ్రామాల వారీగా సమన్వయ కమిటీలను నిర్వహించి వారికి మద్దతుగా ప్రచారం చేపట్టే విధంగా చూస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్న నేతలను ఇన్‌చార్జిలుగా ఉంచి ఆయా గ్రామాల పరిధిలో సమావేశాలను కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు వివిధ సంఘాల నేతలతో మాట్లాడుతున్నా రు. శాసనసభ ఎన్నికలకంటే భిన్నంగా ఓటర్ల వద్దకు వెళ్లకుండా పూర్తిస్థాయిలో సమావేశాలపైనే దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయా మండలాల పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించడంతో పాటు పార్టీ క్యాడర్ హాజరయ్యే విధంగా చూడటం వారికి దిశ నిర్దేశం చేయడంతో పాటు పోలింగ్ బూత్ వారిగా కార్యక్రమాలు చేపట్టే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు వారి ద్వారానే ఓటర్ల వద్దకు వెళ్లే విధంగా చూస్తున్నారు.

సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న అభ్యర్థులు

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌లు భిన్నమైన రీతిలో ప్రచారాల ను కొనసాగిస్తున్నా రు. రోడ్ షోలు, బహిరంగ సభల కన్న ఎక్కువగా సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారిగా సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేసి వాటిలో ప్రచారాలను కొనసాగిస్తున్నారు. ప్రతిరోజూ సోషల్ మీడియాలో వీడియోలను అప్‌డేట్ చేయడంతో పా టు ఎక్కువ మంది ఓటర్లకు రీచ్ అయ్యే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు.




• లారీ నుంచి ఇసుకను ట్రాక్టర్‌లోకి తోడుతున్న కూలీలు

జోరుగా ఇసుక అక్రమ రవాణా

- యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు

మెండోర, ఏప్రిల్ 9: జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అధికారుల పర్యవేక్షణ కొరవడి వ్యాపారులు యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. మండంలోని పెద్దవాగు నుంచి వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఇసుక తోడుతున్నారు. బాల్కొండ నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న పెద్దవాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. మెండోర మండలంలోని పలు గ్రామాల గుండా గుట్టు చప్పుడు కాకుండా ముప్కాల్, బాల్కొండ మండలాలకు తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా రాజకీయ నాయకుల, అధికారుల కనుసన్నులో పక్క జిల్లా నిర్మల్ నుంచి లారీ ట్రక్కుల్లో తీసుకొచ్చి ట్రాక్టర్‌లలో నింపుతూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. గ్రామాల్లో ఇసుక కొరత ఏర్పడడంతో డిమాండ్ పెరిగి రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు.

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రానాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రానాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15 | అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
SVC **జెమిని** 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మి/ఇంద్రానాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

GLOBAL CINEMAS RELEASE

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | శ్రీ ఎన్.ఎస్. - గచ్చిబౌలి 10.30am | సత్యం - అమీర్‌పేట్ 4.15pm

GLOBAL CINEMAS RELEASE



కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ కవితా రెడ్డి

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యురాలు కవితా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో బోధన్ ఎమ్మెల్యేసుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు.

టీయూలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎన్ఎస్‌యూఐ జెండ ఎగరవేస్తున్న ఎన్ఎస్‌యూ టీయూ ప్రతినిధులు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 9: తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంట్రాక్టు అధ్యాపకుడు దత్తహరి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో విద్య రంగ సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం ముందుంటోందని, విద్యార్థి జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలంటే విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాలను ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు సాగర్, మహేశ్, రాజేందర్, నవీన్, కుశకుమార్, రాజేందర్, నవీన్,కుష్మశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా వి ద్యార్థి నాయకులు ఎన్ఎస్‌యుఐ జెం డాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, ఎన్ ఎస్‌యూఐ రూరల్ అధ్యక్షులు ఆశీష్, మండల అధ్యక్షుడు దినకర్, వర్కిం గ్ ప్రసిడెంట్ రమణ, రంజిత్‌రెడ్డి, సుభాష్, అర్గుల్ రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పండు, కోటేశ్వర్, అనిల్, చెలిమెల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ క్రీడా పరికరాల వితరణ

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్9: ఆర్మూర్ పట్టణంలో మంగళవారం వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయమ ఉపాధ్యాయులకు బెస్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్.మధుసూదన్‌రెడ్డి బెస్‌బాల్‌లు, పరికరాలను వితరణ చేశారు. క్రీడాకారుల సౌకర్యార్థం సుమారు రూ.12వేల విలువ చేసే క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యసంవత్సరంలో అన్ని విభాగాల రాష్ట్ర టోర్నమెంట్‌లలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో జిల్లా క్రీడాకారులు అధిక సంఖ్యలో ప్రతినిధ్యం వహించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రొత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బెస్‌బాల్ సంఘం ఉపాధ్యక్షుడు మార్కంటి గంగామోహన్, ప్రధానకార్యదర్శి ఎస్.వినోద్, వ్యాయమ ఉపాధ్యాయులు కోచ్‌లు నరేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

డిచ్‌పల్లి,ఏప్రిల్9: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44పై డిచ్‌పల్లి ఖిల్లా స్వాగత తోరణం ఎదుట అవుసుల తండాకు చెందిని మండన్ రాధబాయి రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొందని ఎస్సై మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్ర గాయాలు అయిన మహిళను చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతు మంగళవారం మరణించిందని ఎస్సై పేర్కొన్నారు. మృతురాలి కుతూరు మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రూ.1.25లక్షలు రామాలయ నిర్మాణానికి విరాళం

వర్ని,ఏప్రిల్9: ఉగాది పర్వదినాన శ్రీరామ మందిరం నిర్మాణం కోసం వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు అనితా వెంకట్ గౌడ్‌లు భారీ విరాళంను అందజేశారు. తమవంతు సహకారంగా రూ.1.25లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం పెద్ద మొత్తంలో విరాళం అందజేసి ఉదారతను చాటుకున్న దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగంపల్లి గంగారాం, హన్మాగౌడ్, నరేడ్ల సాయిలు, డీలర్ లక్ష్మీ నారాయణ, ఆలయ పూజారి పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా ఓపెన్ జిమ్‌ల నిర్వహణ

- పలు చోట్ల మరమ్మతులు లేక నిరుపయోగంగా ఉన్న పరికరాలు
- పట్టించుకోని మున్సిపల్ పాలక మండలి
- ఇబ్బందుల్లో ప్రజలు



పెర్కిట్‌లో నిరుపయోగంగా ఉన్న ఓపెన్ జిమ్



జిమ్‌లో విరిగిపోయిన వ్యాయామ పరికరాలు

పెర్కిట్,ఏప్రిల్9:ఆర్మూర్ పట్టణ ప్రజల కు వ్యాయామం చేసుకోడా నికి ప్రభుత్వం పట్టణంలోని పలు చోట్ల ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసింది. హౌసింగ్‌బోర్డు కాలనీలోని పార్కు పక్కన గల ఓపెన్ జిమ్‌లో నిత్యం ప్రజలు ఉదయం,సాయంత్రం వచ్చి వ్యాయామం చేసారు. పార్కుకు పక్కనే ఉండడం వల్ల ఎక్కువ సంఖ్యలో ఓపెన్ జిమ్‌కు వస్తారు. గత కొన్ని నెలలుగా జిమ్‌లోని పరికరాలు చెడిపోయి వ్యాయామం చేసుకోవడానికి ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పరికరాల మరమ్మత్తులు చేయలేదని వాపోతున్నారు. పట్టణంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన జిమ్‌లు సరిపోయైన వాతావరణంలో లేకపో వడం వల్ల నిరుపయోగంగా ఉన్నాయి. కొన్ని చోట్ల భారీగా నిల్వ ఉన్న ము రికినీరు, డ్రైనేజీ నీరు పక్కనే ఉండడం వల్ల దుర్వాసనకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని చోట్ల ఓపెన్ జిమ్‌లు నివాస సముదాయాలకు దూరంగా ఉండడం వల్ల ప్రజలు జిమ్‌లను వాడు కోలేకపోతున్నారు.జిమ్‌ల మరమ్మతులకు, నిర్వహణకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజ లు కోరుతున్నారు.

జిమ్‌లోని పరికరాలను మరమ్మత్తు చేయాలి

ఓపెన్ జిమ్‌లోని పరికరాలన్ని చెడిపోయి వ్యాయమం చేయడానికి ఇబ్బంది ఉంది. రోజు ఉదయం పార్కుకు చేరుకొని వ్యాయమం చేస్తాం.గతకొన్ని నెలలుగా వ్యాయామ పరికరాలు అన్ని పాడై పోయాయి. వెంటనే అధికారులు పరికరాలను మరమ్మత్తు చేయాలి.

- రాకేష్, కాలనీ వాసుడు, ఆర్మూర్

వెంటనే వ్యాయామ పరికరాలను మరమ్మత్తు చేస్తాం



పార్కు పక్కనే గల ఓపెన్ జిమ్‌లోని పరికరాలు విరిగిపోయి చెడిపోయాయని మా దృష్టికి వచ్చింది. వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేసి వ్యాయామ పరికరాలను వినియోగంలోకి తెచ్చి ప్రజలకు అందుబాటులోకి ఉంచుతాం.

- రాజు, మున్సిపల్ కమిషనర్

గోదావరి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన యువకులు

నవీపేట,ఏప్రిల్9: మండలంలోని యంచ గోదావరిలో దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడడానికి యత్నించిన వ్యక్తిని యంచకు చెందిన పలువురు యువకులు కాపాడారు. హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన రాజుదాస్ వైష్ణవ్ అనే వ్యక్తి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల అతిగా గుట్కాలు తినడం వల్ల నోటీ క్యాన్సర్ వచ్చింది. దీంతో నోటి క్యాన్సర్ జబ్బుతో బాధపడుతూ కుటుంబ సభ్యుల మధ్యన ఉండలేక మనస్థాపానికి గురై మంగళవారం మధ్యాహ్నం యంచ గోదావరి బ్రిడ్జి వద్దకు వచ్చి ఆత్మహత్య యత్నానికి యత్నించాడు. ఇదే సమయంలో బాసర వైపు వెళ్తున్న యంచ యువకులు అతనిని గమనించి బాసర పోలీసులకు అప్పగించారు. తాను అతిగా గుట్కాలు తినడంతోనే నోటి క్యాన్సర్ వచ్చిందని ఎవరు కూడా గుట్కాలు తినవద్దని ఆయన హితవు పలికారు. వ్యక్తిని కాపాడిన వారిలో ప్రవీణ్ కుమార్, వెంకటేష్, సాయి పవన్, లక్ష్మణ్, మహేష్ మారుతీలు ఉన్నారు.

ద్విచక్ర వాహనంపై నుంచి పడి ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

ఇందల్వాయి, ఏప్రిల్ 9:ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ శివారులో ఓ ద్విచక్ర వాహనం అదుపు తప్పి బండరాయిని ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయని ఇందల్వాయి ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామానికి చెందిన కడుదురం గంగారాం, ఎనగంటి సాయిలు ద్విచక్ర వాహనంపై ఇందల్వాయి వెళ్తుండగా ఎల్లారెడ్డిపల్లి శివారులో మూలమలుపు వద్ద బండరాయిని ఢీకొట్టడంతో కడుదురం గంగారాం (48) అక్కడికక్కడే మృతి చెందాడని ఎనగంటి సాయిలుకు తీవ్ర గాయాలు కావడంతో అతన్ని అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇద్దరు స్నేహితులు సొంత పనుల నిమిత్తం ఇందల్వాయి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు. పండుగ పూట గంగారాం మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గన్నారం గత 15 సంవత్సరాల క్రితం బతుకుదెరువు నిమిత్తం చంద్రయాన్‌పల్లి గ్రామం నుండి భార్య పిల్లలతో సహా లోలం వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు. ఆయన మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు.

మొరం టిప్పర్, ట్రాక్టర్ల పట్టివేత

నవీపేట,ఏప్రిల్9: మండలంలోని అనంతగిరి సమీపంలో సోమవారం సాయంత్రం అక్రమంగా తరలిస్తున్న ఒక మొరం టిప్పర్‌తో పాటు ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. మల్కాపూర్ నుండి అనంతగిరి వైపు మొరం లోడ్‌తో వస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. అక్రమంగా మొరం తరలిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

ఘనంగా జగదాంబమాత సేవాలాల్ మహరాజ్ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, ఏప్రిల్, 9: రూరల్ మండలం మల్కాపూర్ తండాలోని జగదాంబమాత సేవాలాల్ మహరాజ్ ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ 27వ వార్షికోత్సవం బంజారాల ఆరాధ్యదైవం పోర్లదేవికి చెందిన బాబురావ్‌మహరాజ్ చేతులమీదుగా జరిపించారు. భోగ్‌బండార్ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి పాల్గొన్నారు. బంజారా యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంప్రదాయ నృత్యాలు చేశారు. జగదాంబమాత ఆలయం, రామారావ్ మహరాజ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి హోమం నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి పక్క జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మర్యాదలతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డికి మర్యాదలు చేసి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు మున్నీ నాయక్, కెతావత్‌ప్రకాష్ నాయక్, నునావత్ సురేష్ నాయక్, వసంతరావ్, సంతోష్, గంగారాం నాయక్, విఠల్ నాయక్, మోతీ నాయక్, జయపాల్ నాయక్‌లతోపాటు కాంగ్రెస్ నేతలు ముప్పగంగారెడ్డి, బాడ్సి శేఖర్, నరేష్, అగ్గుభోజన్న, కొర్వ గంగాధర్, మోత జనార్ధన్, కౌలాస్ మోహన్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కలిసి రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

పెద్దబజార్, ఏప్రిల్ 9:రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రజలందరూ కలిసి రావాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించడానికి స్వతంత్ర సంస్థలైన సీబీఐ, ఈడీ, ఇన్‌కంటాక్స్ తదితర సంస్థలను తన జేబు సంస్థలుగా మార్చుకొని ప్రత్యర్థి పార్టీల నాయకులను గ్రిప్‌లో పెట్టుకొని దాడులు చేస్తూ అరెస్టులను చేసి లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అదేవిధంగా తన మాటను వినని వారికి జైళ్లో నిర్బంధించి అవినీతిపరులుగా చిత్రీకరిస్తూ బీజేపీ నాయకులు మాత్రమే చెడు నాయకులుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో నూటికి 90 శాతంగా ఉన్న ప్రజలకు గత పది సంవత్సరాలుగా లబ్ధిచేకూర్చని నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో మాత్రం లక్షలాది కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసి పెట్టడం ద్వారా ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వారి నుంచి డబ్బులు వసూలు చేసుకొని ఎన్నికల్లో లబ్ధిపొందుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజల్లో విద్వేశాలను పెంచి తిరిగి మూడోసారి అధికారంలోకి రావడానికి మత ఉద్రిక్తలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వెంకటేశ్, నూర్జహాన్, శంకర్‌గౌడ్, గంగాధర్, శాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

'మైనారిటీ సోదరులు ఆలోచించి ఓటు వేయండి'

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్ 9: భీమ్‌గల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మదర్స నూర్ మజీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో మంగళవారం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంతో నాకు అవినాభావ సంబంధం వుందని చాలా మందిని పేరు పెట్టి పిలువగలనని, మైనారిటీ సోదరులు ఆలోచించి ఓటు వేయండని అన్నారు. ఎంపీ అర్వింద్ గ్రామాల్లో చేసిన ఒక్క పని లేదని రోజుల్లో పసుపుబోర్డు అని 5 ఏండ్లు అయిన గతి లేదని, కాంగ్రెస్ ఎంపీగా ఉన్న జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి ఇక్కడ ఏనాడు ప్రజల మంచి చెడుల్లో పాలు పంచుకోలేదని, జీవన్ రెడ్డిని జగిత్యాల నియోజక వర్గ ప్రజలే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ లో ప్రాతినిధ్యం వహించిన అనుభవం వుందని అన్నారు.ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బీజేపీవి కుమ్మక్కు రాజకీయాలని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని బాజిరెడ్డిని ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే లాగా ఇక్కడ రేవంత్‌రెడ్డి మరో ఏక్ నాథ్ షిండే అవడం ఖాయమని బీజేపీలోకి తీసుకవెళ్లడం ఖాయమని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి,జిల్లాలో అర్వింద్, సుదర్శన్‌రెడ్డి ఒకటే అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే '

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్ 9: భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్ గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ ఈరవత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు నోరెళ్లబెట్టుకుంటున్నాయని, దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

- మండలంలో వందల ఎకరాల్లో పంట నష్టం
- నేలరాలిన మామిడికాయలు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి



దోమలెడ్గి శివారులో మహిళ రైతును ఓదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే



చందూర్ శివారులో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి



సోంపూర్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి

బోధన్‌రూరల్,ఏప్రిల్9: సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు పంటలకు అపార నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి గురవ్వడం రైతు కంట కన్నీరు పెట్టించింది. అకాల వర్షం, వడగండ్ల వాన రైతులకు అపార నష్టం కలిగించింది. బోధన్, సాలూర మండలంలోని హున్స, మందర్నా, కుమ్మన్‌పల్లి, సాలంపాడ్, పెంటాఖుర్దు, తదితర గ్రామాలలో 300ఎకరాలలో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారి సంతోష్ తెలిపారు.ఈదురు గాలులకు మందర్నా పరిసరాల మామిడి తోటల్లో మామిడి కాయలురాలి కింద పడ్డాయి. మామిడితోట రైతులకు సైతం అపార నష్టం వాటిల్లింది.

వర్ని: ఉగాది పర్వదినాన అన్నదాతలకు అకాల వర్షం కన్నీటిని మిగిల్చింది. చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం రాత్రి భారీ ఈదురు గాలులు, వడగండ్ల వర్షం కురడంతో కనీవిని ఎరుగని రీతిలో అపార నష్టం వాటిల్లింది. మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి నగేష్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు పోచారం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిలు ఆయా గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు. వర్ని మండలం జలాల్‌పూర్, సైద్‌పూర్, ఫైడిమల్, సిద్దాపూర్, రాజ్‌పేట్, శంకోరా గ్రామాల శివారులో 63మంది రైతులకు సంబంధించిన 105ఎకరాల్లో పూర్తిగా వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. చందూర్ మండలంలో చందూర్, ఘన్‌పూర్, లక్ష్మాపూర్, మేడిపల్లి, కారేగాం శివారులో 255మంది రైతులకు సంబంధించిన 428ఎకరాల్లో పూర్తిగా వరి పంట దెబ్బతిన్నట్లు ఏవో వెల్లడించారు. రైతులు అధైర్య పడొద్దని పంట నష్టం అంచనాన్ని ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా చర్యలు చేపడుతున్నట్లు ఏవో నగేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. కాగా ఆయా గ్రామాల శివారులో కాంగ్రెస్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డిలు పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారు.

● గట్టెక్కిన వేలాది ఎకరాలు.. రికార్డు దిగుబడులు

వర్ని, చందూర్ మండలాల్లో అకాల వర్షం నుంచి వేలాది ఎకరాల పంట సాగు నుంచి రైతులు గట్టెక్కారు. నవంబరు 15నుంచి 20లోపు గంగా కావేరి వరి రకంను నారుమడులు పోసి డిసెంబర్ 20లోపు నాట్లు వేశారు. దీంతో ముందుగా సాగు చేసిన రైతుల పంటలు మార్చి 25లోగా కోతలు పూర్తయ్యాయి. దీంతో ముందస్తు సాగు రైతులకు ఎండిన వరి ధాన్యం ఎకరాకు 50నుంచి 55బస్తాలు, పచ్చి ధాన్యం ఎకరాకు 55నుంచి 60బస్తాల రికార్డు దిగుబడులు వచ్చాయి. పచ్చి ధాన్యం క్వింటాలుకు రూ.2200 నుంచి రూ.1950ధర లభించగా ఎండిన ధాన్యంకు క్వింటాలుకు రూ.2150 గిట్టుబాటు ధర లభించింది. ఆలస్యంగా నారుమడులు పోసిన అన్నదాతలు మాత్రం నిండా మునిగారు. ఖరీఫ్ సీజన్‌లోనూ మే 20లోగా బీపీటీ రకాన్ని నారుమడులు పోసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు.

కోటగిరి: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. పొతంగల్ మండలంలోని దోమలెడ్గి, టాక్లీ, సోంపూర్ గ్రామాలలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఒకటి, రెండు రోజుల్లో పంట చేతికొచ్చే దశలో అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. ప్రభుత్వం పంట నష్టం అంచన వేసి ఎకరానికి 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ పటేల్, ఏజాజ్ ఖాన్, నాయకులు హంగర్గ గంగాదర్, దిగంబర్ పటేల్, మాధవ రావు, చాకూర్ గంగాధర్, జీవన్, నాగరాజు గౌడ్ తదితరులున్నారు.

మోస్రా: మోస్రా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మంగళవారం కాంగ్రెస్‌పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పరిశీలించారు. రైతులకు పంట నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్తిమీర్‌కర్ లక్ష్మణ్, తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షుడు గజ్జి నారాయణ, మండల ఉపాధ్యక్షుడు శంకర్, గ్రామ అధ్యక్షులు సైనపురం నర్సారెడ్డి, మైనార్టీ యువ నాయకులు ఇంతియాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిమీర్‌కర్ అశోక్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, బిల్లా రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంగం సాయిలు, బీసీ సెల్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. పొతంగల్ మండలంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు. దోమలెడ్గి, సుంకుని, కొల్లూర్, సోంపూర్, టాక్లీ, రాంగంగానగర్ శివారులలో చేతికి వచ్చిన వరిపంట 90శాతం నేలకొరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పంటనష్టం జరగడం బాధకరమని మాజీ ఎమ్మెల్యే అన్నారు. పలువురు రైతులను ఆయన ఓదార్చారు. అకాల వర్షం రైతులకు తీవ్రనష్టం చేకూర్చిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి 10వేల రూపాయల పంటనష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. పంటనష్టాన్ని పూర్తిస్థాయిలో అంచన వేసి నష్టపరిహారం అందిస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు పంట బీమా సౌకర్యం అందకుండా పోయిందన్నారు. వచ్చే సీజన్ నుంచి రైతులకు తప్పనిసరి పంటల బీమా చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. హెగ్డోలి గ్రామంలో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. పొద్దు తిరుగుడు పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ శంకర్, మాజీ ఎంపీపీ పవన్, కొత్తపల్లి విండో అధ్యక్షులు సునీల్‌కుమార్, ఎంపీటీసీ విఠల్, హన్మంత్ పాల్గొన్నారు.

●పొతంగల్ మండలంలో

అకాల వర్షానికి సుమారు 500ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. మండలంలోని టాక్లీ, సోంపూర్, దోమలెడ్గి గ్రామాలలో దెబ్బతిన్న వరిపంటను మంగళవారం మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. సుమారు 500ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు.

జిల్లా అంతటా ఘనంగా ఉగాది పండుగా వేడుకలు


పూజలు చేస్తున్న ధన్‌పాల్


ధర్మారం(బి) లో ఉగాది వేడుకల్లో పాల్గొన్న భక్తులు


హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న హనుమాన్ స్వాములు


పంచాంగ శ్రవణంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 9:జిల్లా వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీక్రోధినామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవనాలు, ఉగాది పచ్చడి స్వీకరణ, కవి సమ్మేళనాలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది నూతన సంవత్సరాన్ని ప్రారంభోత్సవానికి సూచికగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ప్రజలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఇండ్లలో సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి వేడుకలు చేశారు. మామిడికాయలు, వేపపువ్వు, బెల్లం, కొబ్బరి, మిరియాలు, ఉప్పు, తదితర వస్తువులతో తయారు చేసిన పచ్చడిని కుటుంబ సభ్యులతో సేవించారు. పోలెలు, ఇతర పిండివంటకాలు చేసుకొని కుటుంబ సమేతంగా భోజనాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పలు గ్రామాల్లో ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లను తిప్పి ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందూరు యజ్ఞ సమితి, సంస్కార భారతి ఇందూరు సంయుక్తంగా మూడ నాగభూషణం గుప్త ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని నిఖిల్‌సాయి హోటల్‌లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధుసూదనాశర్మ పంచాంగ శ్రవణం చేయగా వివిధ రంగాల్లో ప్రతిభకనబర్చిన వారికి ఉగాది పురస్కారాలను అందజేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నగరంలోని బస్వాగార్డెన్‌లో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు వినయ్ ధన్‌పాల్, అప్పాల ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరంలోని రావూజీ వం జరి సంఘంలో నగర వంజరి సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ ప్రసాద్ జోషి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం, వివిధ రంగాలలో ప్రతిభకగల కులస్తులకు ఉగాది పురస్కారాలతో సన్మానించారు.

పెద్దబజార్:ఉగాది పచ్చడిలో చేదు, తీపి, వగరు, పులుపు, ఉప్పు, కారం, వేపపువ్వు కలిపి సేవిస్తారని జీవితం కూడా సుఖసంతోషాలు కలిగిస్తేనే పరిపూర్ణమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని శంభునిగుడిలో మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది అంటే యుగం ఆరంభం అయిన రోజుగా బ్రహ్మదేవుడు యుగాన్ని సృష్టించిన రోజుగా ప్రజలు విశ్వసిస్తారని అన్నారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లింగం, విశ్వహిందూ పరిషత్ నగర కార్యవాహక్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంతో పాటు బోధన్, సాలూర మండలాల్లో మంగళవారం ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మారుతీ మందిరం, శివాలయం, గణేష్ మందిరం తదితర ఆలయాల్లో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మారుతీ మందిరంలో ప్రత్యేక పూజల అనంతరం హిందుధర్మ జెండా ఎగురవేశారు. అనంతరం ఉగాది పచ్చడిని హనుమాన్ స్వాములు, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

● బోధన్ పట్టణంలో..

ప్రజలు శ్రీ క్రోది ఉగాది నామ సంవత్సరంలో సహనం, శాంతియుతంగా ఉండాలని వేద పండితులు సంతోష్ శర్మ, గణేష్ మహరాజ్‌లు అన్నారు. మంగళవారం సాయంత్రం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. అతివృష్టి, అనవృష్టి సైతం కలిగే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ పండితులు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామస్థులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రకరకాల తీపి పదార్థలను తయారు చేసుకున్నారు. పచ్చడి తయారీ చేసుకొని స్వీకరించారు. మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాలలో పంచగాన్ని పురోహితులు చదివి వినిపించారు.

సిరికొండ: సిరికొండ మండంలో ప్రజలు తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీల సభ్యులు పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు చేశారు. పచ్చడిని తయారు చేసుకుని సేవించారు. సాయంత్రం గ్రామాల్లో హనుమాన్ మందిరాల వద్ద వేదపండితులు పంచాంగ శ్రవణం చేయగా గ్రామస్థులు శ్రద్ధగా ఆలకించారు. ముఖ్యంగా వర్షాలు ఎంతమేరకు కురుస్తాయి, పంటలు బాగా పండుతాయ అని రైతులు పురోహితులకు అడిగి తెలుసుకున్నారు.

ఇందల్వాయి: ఇందల్వాయి మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ క్రోధినామ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. గన్నారం గ్రామంలో పెద్ద ఎత్తున ఎడ్లబండ్లను ఊరేగించుకొని అటవీ ప్రాంతంలో గల లొంక రామాలయం వద్దకు సోమవారం రాత్రి తీసుకొనివెళ్లి ఆలయంలో ప్రత్యేక భజనలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుండే మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం చేశారు. హిందువులకు ఉగాది పండుగతోనే కొత్త పంచాంగం మొదలవుతుందని ఆలయంలోని దేవతామూర్తులను అందంగా అలంకరించి వేదపండితుల చేత గ్రామాల్లో పంచాంగం చదివించారు. ఈ ఉగాది వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఉగాది పండుగ సందర్భంగా ఆలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని సిర్పూర్ గ్రామంలో ఉన్న సిద్దుల గుట్ట వద్ద ప్రజలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ గ్రామంలో రథోత్సవంతో పాటు జాతరను కూడా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తమ తాతల కాలం నుండి ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ రథోత్సవం చూడటానికి సిర్పూర్ గ్రామస్తులే కాకుండా న్యాల్‌కల్, ముదక్‌పల్లి, సిర్పూర్ తాండా, ధర్మారం, తదితర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ముదక్‌పల్లి గ్రామంలోని సూదులవ్వ గుడి వద్ద ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఈ గుడి చుట్టూ పాడిపంట పశువులు, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కులాస్‌పూర్ పెద్దమ్మ ఆలయం వద్ద ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచంగ శ్రావణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజరి ప్రవీన్‌శర్మ అధ్యక్షతన వేదపండితులు గౌతమ్‌శర్మ భక్తులకు పంచంగ శ్రావ ణాన్ని వినిపించారు. ప్రతీఏడాది ఉగాది పర్వదినాన వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచంగం విశిష్టత గురించి సంవత్సరంలో జరిగే వర్షాలు, ఇతర విషయాల గురించి వివరించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ, వీడీసీసభ్యుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలో శ్రీక్రోధినామ ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ధర్పల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాము నారాయణ, కార్యదర్శి యాదరి నారాయణ, కోశాధికారి డాక్టర్ నందు, నవీన్, భూమేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో మంగళవారం ఉగాది వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుదీప్, బీమా సాయిరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం ఆలయాలు భక్తులతో కిటకిటలా డాయి. ఉదయం నుండే భక్తులు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో శివ మార్కండేయ మందిరంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆలయ ప్రధాన అర్చకులు రాకేష్ పండితులు భక్తులకు పంచాంగ శ్రవణం వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పద్మశాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెండోర: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన వేడుకలను ప్రజలు శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలో మెండోర, బుస్సాపూర్, వెల్కటూర్, పోచంపాడ్, కోడిచర్ల, దూదిగాం, సావెల్, సోన్‌పేట్, చాకిర్యాల్ గ్రామాల్లో దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోవీడీసీసభ్యులు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో మంగళవారం క్రోధినామ సంవత్సవం ఉగాది వేడుకలను ప్రజలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగంపేట్, జలాల్‌పూర్ గ్రామాల్లో ఉగాధి సందర్భంగా ఆలయాలు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

రుద్రూరు: రుద్రూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

నవీపేట: తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. నవీపేట, బినోలలోని ఆలయాల్లో పంచాంగంశ్రవణం నిర్వహించారు.

● రాష్ట్రీయ్ స్వయం సేవక్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నవీపేటలోని తడగామ హనుమాన్ మందిరం ఆవరణలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ప్రకాష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో ఉగాది పచ్చడిని వితరణ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.


సిర్పూర్‌లో రథోత్సవం


గన్నారంలో ఎడ్లబండ్లను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం


సిరికొండలో పంచాంగ శ్రవణం చేస్తున్న నాగరాజు పంతులు


ఉగాది పచ్చడి పంపిణీలో పాల్గొన్న గ్రామస్తులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్ 9: కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కిషన్‌రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీగా అనుసరిస్తున్న విధివిధానాలను వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన విధానాలపై చర్చించారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి సూచించినట్లు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి తెలిపారు.

చీటింగ్ కేసు నమోదు

బోధన్ రూరల్, ఏప్రిల్ 9:బోధన్ పట్టణంలోని గ్యాస్ ఏజెన్సీలో డ్రై వర్‌గా విధులు నిర్వహిస్తున్న సుంకరి వెంకటేష్ అనే వ్యక్తిని చీటింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్‌ఐ నాగ్‌నాథ్ తెలిపారు. బాధితుడు సుంకరి వెంకటేష్ ఎన్‌వోసీ సర్టిఫికెట్ కోసం పోలీస్ స్టేషన్‌కు రాగా అతనిపై యాక్సిడెంట్ అక్విటల్ కేసు ఉందని ఎస్‌ఐ తెలిపారన్నారు. బాధితుడు కోటయ్య క్యాంపు గ్రామానికి చెందిన ప్రహార్ష అనే స్నేహితున్ని సంప్రదిస్తే సొమ్యల్ అనే వ్యక్తి కోర్టు డిస్‌బిసల్ ఫాంపై సంతకం తీసుకుని కేసులు లేకుండా ఎన్‌వోసీ ఇప్పిస్తానని 15 వేలు తీసుకున్నారని పేర్కొన్నారు. బాధితుడు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అన్ని కోణాల్లో విచారించి సదరు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేశామన్నారు. ఇతర వ్యక్తులు కోర్టు కేసులలో తలదూర్చవద్దని హెచ్చరించారు. ఉన్న కేసులను లేకుండా చేస్తామని ప్రజలను మోసం చేయడంపై కఠిన చర్యలు తప్పవన్నారు.

తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రవీన్

సుభాష్‌నగర్/ఆర్మూర్‌టౌన్,ఏప్రిల్9: తైక్వాండో అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షునిగా సాంబడి ప్రవీన్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని నాచారం డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఎన్నికల్లో ఆర్మూర్ పట్టణానికి చెందిన తైక్వాండో మాస్టర్ సాంబడి ప్రవీన్ అధ్యక్షునిగా ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌నాయక్, కోశాధికారిగా బానోత్ వినోద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రవీన్ మాట్లాడుతూ ఎన్నో సంవ త్సరాలుగా యువతి, యువకులకు తైక్వాండోలో శిక్షణ ఇచ్చి మాస్టర్‌లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలబాలి కలకు సెల్ఫ్ ప్రొటక్షన్, సెల్ఫ్ డిఫెన్స్, తదితర అంశాలలో శిక్షణ ఇస్తూ సేవలందిస్తున్నామన్నారు. తమపై నమ్మకంతో పదవులు కట్టబెట్టినందుకు రాష్ట్ర అధ్యక్షుడు మల్క కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీర్‌వహజ్ అలీఖాన్, కోశాధికారి మారుతిలకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా గోదాదేవి లక్ష్మి సహిత కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మోస్రా,ఏప్రిల్9: మోస్రా మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం ప్రజలు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్రోధినామ సంవత్సరం ఉగాది సందర్బంగా గోదాదేవి లక్ష్మి సహిత కల్యాణం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామ మాజీ సర్పంచ్ సుమలత రాం రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి చేసి భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం విగ్రహాలకుపల్లకిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీను, విజయ్, నవీన్, పురోహితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ్‌పల్లిలో హనుమాన్ భక్తుల శోభాయాత్ర


బ్రాహ్మణ్‌పల్లిలో శోభయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు

జక్రాన్‌పల్లి, ఏప్రిల్9:మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలోమంగళవారం హనుమాన్ భక్తులు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. బ్రాహ్మణ్‌పల్లి నుంచి గాంధీ నగర్ వరకు హనుమాన్ భక్తులు శోభాయాత్రలో పాల్గొని హనుమాన్ స్వాములు భక్తిపాటలు పాడుకుంటూ నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు.ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని, పంటలు పండాలని గ్రామంలో హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీపాతి శేఖర్, అశోక్, సాయినాథ్, గంగారాం, భూషణ్, బాలు, మల్లయ్య, సుదర్శన్, హన్మాన్ భక్తులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అతిగా మాట్లాడొద్దన్నారని ఇంటినుంచి వెళ్లిపోయిన బాలిక

బర్కత్‌పుర,ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ అతిగా మాట్లాడొద్దన్నారని మందలించడంతో మనస్తాపం చెందిన ఓ బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయింది. నిజామాబాద్‌కు చెందిన బాలాజీరావు కుటుంబ సభ్యులతో కలిసి నగరంలో శుభకార్యానికి ఈనెల 8వ తేదీన వచ్చాడు. కాచిగూడ పీఎస్ పరిధిలోగల సుందర్‌నగర్‌లో బంధువుల ఇంట్లో ఉన్నారు. అతడి కుమార్తె సీహెచ్ గౌరి(13) ఎనిమిదవ తరగతి చదువుతోంది.సెల్‌ఫోన్ అతిగా మాట్లాడుతుండడంతో తల్లి, సోదరుడు మందలించారు. మనస్తాపం చెందిన బాలిక మంగళవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ చేయగా స్విచ్చాఫ్ వచ్చింది. బాలిక ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు కె. విష్ణుకార్తీ మంగళవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెగడపల్లిలో జడకొప్పులాట

బోధన్‌రూరల్,ఏప్రిల్9: బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం గ్రామస్థులు జడకొప్పులాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తమ గ్రామ ఆచారం మేరకు ప్రతి సంవత్సరం గ్రామంలో ఉగాది పండుగ రోజు జడకొప్పులాట ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా జడకొప్పులాట నిర్వహిస్తామని గ్రామ కమిటీ అధ్యక్షులు తెలిపారు. జడకొప్పులాట వల్ల తమ గ్రామానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.


పెగడాపల్లిలో జడకొప్పులాట దృశ్యం

● మునిపల్లిలో లక్ష్మీనారాయణస్వామి జాతర, పడకల్‌లో జడకొప్పులాట

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళ వారం ఉగాది పండగను ప్రజలు, భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకు న్నారు. మండలంలోని మునిపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మునిపల్లి గ్రామస్థులు ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో వేదపండితులు పంచంగ పఠనం వినిపించారు. పడకల్‌లో జడకొప్పు ఆట ఆడారు. అన్ని గ్రామాల్లో రైతులు, ప్రజలు ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ఎడ్లబండ్లు, ట్రాక్టర్‌ల ర్యాలీ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.300	రూ. 320
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.305	రూ. 325

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.72,200	రూ.67,500	రూ.840

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : ఫ్యామిలీ స్టార్ (10.30, 3.40, 7.05, 10.30)
స్ర్కీన్-2 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (తెలుగు) (11.00, 1.40)
: గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (ఇంగ్లీష్) (4.20, 10.00)
: మంజుమ్మల్ బాయ్స్ (7.00)
స్ర్కీన్-3 : టిల్లు స్క్వేర్ (10.35, 7.45, 10.45)
: ఫ్యామిలీ స్టార్ (1.35)
: భరతనాట్యం (5.00)
స్ర్కీన్-4 : మంజుమ్మల్ బాయ్స్ (10.35, 10.20)
: టిల్లు స్క్వేర్ (1.35)
: ప్రాజెక్ట్-జెడ్ (4.35)
: క్రూ (హిందీ) (7.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : ఫ్యామిలీ స్టార్ (10.25, 1.30, 4.35, 7.40, 10.45)
స్ర్కీన్-2 : టిల్లు స్క్వేర్ (10.45, 1.40, 7.35, 10.30)
: గాడ్జిల్లా అండ్ కాంగ్ (4.50)
స్ర్కీన్-3 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (1.40)
: టిల్లు స్క్వేర్ (4.40)
: మైదాన్ (హిందీ) (7.20)
: మంజుమ్మల్ బాయ్స్ (10.45)

దేవి : టిల్లు స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహల్ : ఫ్యామిలీ స్టార్ (11.15, 2.15, 6.15 9.15)
నటరాజ్ : మైదాన్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మంజుమ్మల్ బాయ్స్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్